18వ వసంతంలోకి

సూర్య

అన్నమయ్య

మంగళవారం 11 మార్చి 2025 : పేజీలు 8

## నందలూరు పోలీసు స్టేషన్‌చేరిన పది ప్రశ్న పత్రాలు



**నందలూరు మేజర్ న్యూస్:** ఈనెల 17 నుండి 31వ తేది వరకు జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన సెట్ 1 ప్రశ్న పత్రాలు సోమవారం రోజు నందలూరు పోలీసు స్టేషన్‌కు చేరడంతో సంబంధిత అధికారులు వాటిని సరిచూసుకుని భద్రపరచినట్లు రూట్ ఆఫీసర్లు రఘునాథ రాజు,ఆనంతకృష్ణ, కష్టోడియన్లు షేక్ రౌఫ్ బాష, దండు సుబ్బారెడ్డి తెలిపారు. మంగళవారం సెట్ 2 ప్రశ్న పత్రాలు వస్తాయని కావున నందలూరు మండలంలోని 5 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటు అధికారులు పోలీసు స్టేషన్ దగ్గరకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్లు ఎం.శివరామ్ ప్రసాద్, సుచరిత, మాధవీలత, కె.బబిత, డిపార్ట్ మెంటు అధికారులు వెంకటయ్య, హరినాథ్, స్వర్ణలత,శివ ప్రసాద్ గౌడ్, నాన్ టీచింగ్ సిబ్బంది నాగార్జున, ముస్తకీ బాష, జాకీర్ హుస్సేన్, స్టేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాసులిస్తే కాపీలిస్తాం!







-మాస్ కాపీయింగ్‌కి అటెండర్‌ల సంపూర్ణ సహకారం,,,

-గోడ దూకుతున్న స్టడీసెంటర్ నిర్వాహకులు,,

-ఎంత కట్టుదిట్టం చేసినా ఆగని ఆగడాలు,,

-పుస్తకాలను పరీక్షా సెంటర్లోకి పంపిస్తున్న వైనం,,

-చూసి రాత పరీక్షలకు ఇంత హంగామా అవసరమా?

-నిబంధనలు గాలికి,,

-పైరీక్షా కేంద్రాల వద్ద కాపుకాసిన స్టడీ సెంటర్ల నిర్వాహకులు,,,

-పట్టించుకోని అధికార యంత్రాంగం,,,

2లో

కాసుల కోసం దిగజారి పోవడం అంటే ఏమిటో ఓపెన్ ఇంటర్ పరీక్షలు చూస్తే స్పష్టంగా అర్థమవుతుంది. విద్యా వ్యవస్థను చక్కగా దారిలో పెట్టాల్సిన వారే కాసుల కోసం కక్కుర్తి పడి అడ్డదారిలో పరీక్షలు అనే మాటకే కొత్త అర్థం చెబుతూ నలుగురు నవ్వుకునేలా బహిరంగంగానే గోడలు దూకుతూ ఓపెన్ గానే ఓపెన్ పరీక్షలు నిర్వహిస్తున్న తీరు చూస్తుంటే ఈ మాత్రం దానికి ఇంత యంత్రాంగం హంగామా అవసరమా అనిపిస్తుంది,,

## పంతగాని ఆధ్వర్యంలో జాబ్ మేళా



-రైల్వేకోడూరు నియోజవర్గ నిరుద్యోగులకు అవకాశం

-యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటున్న పంతగాని

-12న రైల్వే కోడూరులో పలు కంపెనీల హాజరు,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:** తన ప్రాంత ప్రజలతో పాటు నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగులకు తన వంతు సాయంగా ప్రభుత్వానికి చేదోడుగా రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహా ప్రసాద్ 12వ తేదీన రైల్వే కోడూరు ఎంపీడీవో కార్యాలయం నందు జాబ్ మేళాను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మా యువ నాయకుడు నారా లోకేష్ ప్రోత్సలంతో తిరుపతి ప్రాంతంలో అనేక కంపెనీలు నెలకొన్నాయని, ఒక రైల్వే కోడూరు ప్రాంత వాసిగా తనకున్న పరిచయాలతో మా ప్రాంత నిరుద్యోగ యువతకు తన వంతు చేయూతగా జాబ్ మేళాను ఏర్పాటు చేసి కొందరికైనా ఉద్యోగాలు కల్పిస్తే ఇన్నేళ్లుగా మిగతా 2లో



## రైతన్నకు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం

-రైతు ముఖంలో చిరునవ్వు,,, - ప్రతి ఎకరాకు నీరు,, - ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

-తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రతి రైతు ముఖంలో చిరునవ్వులు ఉంటూ, ప్రతి ఎకరాకు నీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు.సోమవారం రాజంపేట మండలం తాళ్లపాక చెరువు నుండి రైతులకు కావలసిన వీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా మిగతా 2లో

## 45 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు ఫించను వర్తింపజేయాలి

- బిసి సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** 45 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు ఎన్టీఆర్ భరోసా ఫించను వర్తంపజేయాలని బిసి సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్ సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మాకులు గుంత మగ్గాలు పూర్తిగానే నమ్ముకొని ఉన్నారని,కావున అనేక కొత్త డిజైన్లు తయారీచేసి గుంతమగ్గాలు పనిచేస్తున్నవంటి చేనేత కార్మికులకు 45వ సంవత్సరాలపైన ఉన్నావారికి మిగతా 2లో





## సమస్యలు తీర్చాలంటూ  తహసీల్దార్‌కు వినతి పత్రం

**వీరబల్లి మేజర్ న్యూస్:**తమ సమస్యలు తీర్చాలంటూ మండలంలోని అంగన్వాడి వర్కర్లు సోమవారం గ్రీవెన్స్ లో స్థానిక తాసిల్దార్ వెంకటేష్ వినత పతనాన్ని అందజేశారు. ముందుగా వారు అంగనవాడి వరకల్లు అందరూ కలిసి తాసిల్దార్ కార్యాలయం ఎదుట కొద్దిసేపు ధర్నా నిర్వహించారు, తమ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఏఐ టియుసి మండల అధ్యక్షురాలు బేబీ రాణి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కనీస వేతనం ఇవ్వాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్ విషయంలో రాజకీయ జోక్యం అరికట్టాలన్నారు. అందరికి ఇస్తున్న ప్రభుత్వం  సంక్షేమ పథకాలు అంగన్వాడి వర్కర్లకు వర్తించాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారికి వారి కుటుంబంలో ఎవరికో ఒకరికి తిరిగి ఉద్యోగం  ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న పాఠశాలల అద్దె బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. మెనూ చార్జీలు పెంచాలని చెప్పారు. ఏతనముతో కూడిన మెడికల్ లీవులు కనీసం మూడు నెలలు ఇవ్వాలన్నారు. ఈ విధంగా తమ సమస్యలను వినతిపత్రం ద్వారా తెలియపరిచారు, అనంతరం ఈ వినతి పత్రాన్ని తాసిల్దార్ కి ఫిర్యాదు చేశారు.

## నీటి సమస్యపై అధికారులు దృష్టిసారించాలి : ఎంపీపీ




**వీరబల్లి, మేజర్ న్యూస్:** మండలంలో వివిధ గ్రామాలలో నీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉంది నీటి సమస్యపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల సర్వసభ్య సమావేశంలో ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలం మొదలైందని దీంతో గ్రామాలలో నీటి ఎద్దడి ఏర్పడుతుందని ఈ సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ జేఈ తో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న మంచినీటి పథకాలు బోర్లను వాటి స్థితిగతులను పరిశీలించాలన్నారు ఎక్కడైతే బోర్లలో నీటి శాతం తగ్గుతుందో అక్కడ ప్రత్యామ్నాయంగా తాగునీటి సమస్యలు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వీరభద్ర మండలానికి వస్తున్న రోలమడుగు సక్రమంగా రావడం లేదని కొందరు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రోల మడుగు నేటికీ సంబంధించిన అధికారి ఆబ్సెంట్ కా పివడంతో, ఆ సమస్య రాకుండా చూసుకోవాలని అధికారం కోరారు. అదేవిధంగా ఉపాధి హామీ పనుల గురించి ఆరాదేశారు. ప్రజలకున్న రైతులకున్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ శాఖ సంబంధించిన అధికారులు కోరారు. ఈ విధంగా మండలంలోని ప్రజలకు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించుటకు ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో పనిచేస్తున్న కార్యదర్శులు అప్రమత్తంగా ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకొని సంబంధించిన పై స్థాయి అధికారులకు తెలియపరచాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్ డిటి లక్ష్మీనారాయణ స్వామి, ఆయా మండల శాఖ అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.




## 45 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు ఫించను వర్తింపజేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**చేనేత కార్మికులకు,చేనేత రంగం పూర్తిగా నమ్ముకొని ఉన్న వారికి చేనేత జౌళి శాఖ ఉన్నత అదికారులు పరిశీలించి అర్హులైన చేనేత కార్మికులకు మాత్రమే చేనేత పింఛన్లు అమలు చేసి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.చేతి మగ్గం ఎక్కువ రోజులు నేయడం వల్ల కళ్లు దెబ్బతినే ప్రమాదం ఉందని,దృష్టిలో ఉంచుకొని 45 సంవత్సరాలు పూర్తి చేసుకుని అర్హత కలిగిన చేనేత కార్మికులకు పింఛన్ అందిస్తే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్పష్టం చేశారు.

## పంతగాని ఆధ్వర్యంలో జాబ్ మేళా

**(మొదటి పేజీ తరువాయి)**తాను చేస్తున్న పోరాటానికి ఆనందం కలుగుతుందని, కూటమి ప్రభుత్వంలో అనేక కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయని, మరి తన సొంత నియోజకవర్గమైన రైల్వే కోడూరు యువతకు అందులో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే తనకు ఎంతో ఆనందం కలుగుతుందని, అందుకే చంద్రన్న స్ఫూర్తితో, నారా లోకేష్ అండదండలతో మహర్షి అభ్యుదయ సేవా సంస్థ సహకారంతో జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నామని, కావున నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని, అలాగే  నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు తమ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు ఈ విషయాన్ని తెలియజేసి వారు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. మనం ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామంటే ఒకరి భవిష్యత్తు నిలబెట్టినట్లేనని, అలాగే ఒక కుటుంబ బాధ్యత చేపట్టినట్లని, అందుకే ఈ జాబ్ మేళా ను ప్రతి ఒక్కరు సద్వినియోగపర్చుకోవాలని పంతగాని కోరారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం ,యువత భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ,ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.





# రైతన్నకు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)** ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు నీరందించేందుకు ఇప్పటికే అనేక కాలవలను ఆధునికరించామని,చెరువుల ద్వారా రైతులకు కావాల్సిన సాగునీటిని అందించేందుకు భారీగా ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రతి రైతు సుభిక్షంగా ఉన్నప్పుడే ప్రతి రైతు కుటుంబం ఆనందంగా ఉంటుందని,రైతును రాజుగా చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. రైతన్నకు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని, వారికి అన్ని విధాల అండగా ఉంటూ భవిష్యత్తులో వ్యవసాయం పండుగగా తయారయ్యేలా చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.అంతకుముందు గ్రామంలో పర్యటించిన చమర్తి జగన్ మోహన్ రాజు ని స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,పోలి చెరువు సంఘం అధ్యక్షులు నాగేశ్వర్ నాయుడు, తాళ్లపాక సీనియర్ నాయకులు జవ్వాజి అదృష్ట దేవుడు,జవ్వాజి మోహన్,లక్ష్మీ నరసయ్య,రామ గోవిందరాజు,వెంకటరాజు, నారాయణ, మాజీ మండలాధ్యక్షులు బాపనయ్య నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు,తేజాల ఆనంద్ గ్రామ ప్రజలు ప్రత్యేకతను పాల్గొన్నారు.

# కాసులిస్తే కాపీలిస్తాం!

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** వారికి కావాల్సింది డబ్బు, ఆ డబ్బు కోసం విద్యావ్యవస్థనే కాదు విధానాలను మారుస్తారు. గత కొన్ని సంవత్సరాల గా ఓపెన్ ఇంటర్ పరీక్షల పేరుతో భారీగానే సొమ్ము చేస్తున్న కొందరు ఆ అలవాటును మార్చుకునేలా కనిపించడం లేదు. ప్రస్తుతం జరుగుతున్న ఓపెన్ ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు కష్టపడుతున్నా ప్రతి ఏడాది స్టడీ సెంటర్ యాజమాన్యాలు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడటం అలవాటు చేసుకున్న కొందరు ఓపెన్ పరీక్షలను దగ్గరుండి మరి పుస్తకాలు అందించి నిర్వహిస్తున్నారు. ఓపెన్ పరీకలు అంటే ఎవరైనా కాలేజీకి వెళ్లకుండా కూడా ఫీజులు కట్టి రాసుకోమని ప్రభుత్వం అందించిన అవకాశాన్ని కొందరు కాలేజీ యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, స్టడీ సెంటర్ యాజమాన్యాలు పూర్తిగా అర్థాన్ని మార్చేలా పాస్ గ్యారంటీ పేరుతో లక్షలాది రూపాయలు దోచుకు తింటున్నారని గతంలోనే తెలియజేశాం. అయితే సోమవారం నాడు రాజంపేటలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ సమీపంలో జరిగిన ఓపెన్ ఇంటర్ పరీక్షల తీరు చూస్తుంటే కాసులుఇస్తే కాపీలు అందిస్తామంటూ బహిరంగంగానే అటెండర్లు బ్యాగ్ లో పెట్టుకుని మరీ వెళ్లి పరీక్ష రాసే వారికి అందిస్తున్నారు. ఇంత మాత్రం దానికి రాష్ట్ర కోఆర్డినేటర్, జిల్లా కోఆర్డినేటర్, సెంటర్ కోఆర్డినేటర్, ఇన్విజిలేటర్లు, సెట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడంటూ టైం వేస్ట్ చేయడం ఎందుకంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

**బహిరంగంగానే కాపీలు,,,**

ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపం లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఓపెన్ పరీక్షలు సెంటర్ వద్ద రాజంపేటకు సంబంధించి కొన్ని కళాశాలల సిబ్బంది పరీక్షలు జరుగుతున్నంత సేపు కాలు కాలిన పిల్లిలా సెంటర్ గేటు వద్ద కాపలా కాయడం, లోపల నుండి బయటకు వచ్చే అటెండర్లకు డబ్బులు ఇచ్చి మరి క్వశ్చన్ పేపర్లు తెప్పించుకోవడం, తిరిగి పుస్తకాలను అక్కడ పనిచేసే అటెండ్ల ద్వారా పరీక్షా కేంద్రం లో అందించడం ఇలా ఒకటేమిటి 9 నుండి 12 వరకు జరిగే పరీక్షలో ఇక్కడ కళాశాల సిబ్బంది చేస్తున్న సర్కస్ విన్యాసం చూస్తుంటే హౌరా ఓపెన్ పరీక్షల్లో ఇంత ఆదాయం పొందుతున్నారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. సిగ్గు విడిచి కొందరు ఉపాధ్యాయులే కాపీలు అందించడం చూస్తుంటే విద్యా వ్యవస్థ ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు పరీక్ష సెంటర్లోని వ్యక్తులే గోడ దాటి మరి యువతలకు వచ్చి బుక్కులను తీసుకు వెళుతు ఉండడం చూస్తుంటే కాసుల కక్కుర్తి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**రోజు ఇదే తంతు,,, ప్రభుత్వ చర్యలు వృధా,,**

ఓపెన్ పరీక్షలు జరిగే ప్రతిరోజు పరీక్ష సెంటర్ల వద్ద ఇదే తంతు కనిపిస్తుంది. ఎన్నిసార్లు చెప్పినా, ఎన్ని విధాలుగా చెప్పినా, ఎన్ని చర్యలు తీసుకున్న సిగ్గు విడిచి మరి స్టడీ సెంటర్ల యజమానులు ఎలాగైనా కాపీలు గెలిపించి విద్యార్థులను పాస్ చేయించాలని అడ్డదారులు తొక్కు తున్నారు. పాస్ చేయించడం వరకు బాగానే ఉంది కానీ వారి వద్ద భారీగా ఫీజులు వసూలుచేసి ఉండడంతో ఒకవేళ వారు పాస్ కాకపోతే మాత్రం తిరిగి ఎక్కడ డబ్బులు అడుగుతారో, మన ఆదాయం ఎక్కడ గండి కొడుతుందో, మన స్టడీ సెంటర్లకు ఎక్కడ చెడ్డ పేరు వస్తుందో అని ఆలోచిస్తూ ఎంతగా దిగజారాలో అంతగా దిగజారుతూ ఓపెన్ పరీక్షలను గతంలో జరిగిన విధంగా చూసి రాత పరీక్షల్లో మార్చేం దుకు అడ్డగోడ నిర్వాహకులు భారీగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అయితే ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న ఇంటి దొంగలను ఈశ్వరుడు కూడా పట్టుకోలేడు అనే సామెత లాగా పైకి బైక్ స్ట్రిక్ట్ గా కనిపిస్తున్న కొందరు పరీక్ష సిబ్బంది ఖర్చులకోసం కాసుల కక్కుర్తి పడుతూ పరీక్షలను అపహస్యం చేస్తున్నారు. మరి చూడాలి ఓపెన్ పరీక్షల భాగవతంపై ఇప్పటికే ఉన్నతాధికారులకు అనేకమంది ఫిర్యాదు చేశారు. మరి ఓపెన్ పరీక్షలను ఇలాగే అడ్డగోలుగా వదిలేస్తారు లేక చర్యలు తీసుకొని చక్కదిద్దుతారో....





# మిట్స్‌లో మేధో సంపత్తిపై వర్క్ షాప్

- జాతీయ ఐపీ యాత్ర -2025 గోడపత్రికల ఆవిష్కరణ - హాజరైన కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి




**కురబలకోట,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మేధో సంపత్తి (ఐపీ) ఆవిష్కరణ భవిష్యత్తును ఎలా రూపొందిస్తుందో అన్వేషించడానికి అంకితమైన రెండు రోజుల వర్క్‌షాప్ ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి చేతుల మీదుగా ఈవెంట్ పోస్టర్లను ఆవిష్కరించారు.కళాశాలలోని మేధో సంపత్తి ఫెసిలిటేషన్ సెంటర్ (ఐ.పీ.ఎఫ్.సీ) వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు.ఈనెల అనగా మార్చి 21మరియు 22,2025 తేదీలలో కళాశాల ప్రాంగణంలో ఈ వర్క్షాప్ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, సృజనాత్మక రచనలను రక్షించడం మరియు సూక్ష్మ,చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), స్టార్టప్‌లు,పరిశోధకులు మరియు పరిశ్రమ నిపుణులను శక్తివంతం చేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు,ఈ వర్క్‌షాప్ భౌగోళిక సూచికలు,ట్రేడ్‌మార్క్‌లు,కాపీరైట్‌లు మరియు పేటెంట్‌లతో సహా మేధో సంపత్తి హక్కుల (ఐపీఆర్) యొక్క కీలకమైన అంశాలను ఇందులో నిపుణులు వివరిస్తారన్నారు.నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణల ప్రపంచంలో ఐపీ అవగాహన యొక్క ప్రాముఖ్యత ఎంతైనా ఉందని, ఈ వర్క్‌షాప్ పాల్గొనేవారికి ఐపీ నిపుణులు,విధాన నిర్ణేతలు మరియు పరిశ్రమ నాయకుల నుండి ప్రత్యేకమైన అంతర్దృష్టులను అందిస్తుందని,అలాగే టెక్నాలజీ షోకేస్‌లో అత్యాధునిక ఆవిష్కరణలను అన్వేషించే అవకాశాన్ని అందిస్తుందన్నారు. పరిశోధకులు, విద్యావేత్తలు, వ్యవస్థాపకులు ,చట్ట పరమైన సలహాదారులు మరియు ఇంక్యుబేషన్ మేనేజర్లకు ప్రయోజనం చేకూర్చేలా ఈ వర్క్‌షాప్ రూపొందించబడిందని,ముఖ్యంగా విధాన నిర్ణేతలు మరియు పరిశ్రమ అనుభవజ్ఞులతో వాటాదారుల చర్చలు,వ్యాపారాలు స్టార్టప్‌ల కోసం ఐపీ వ్యూహాలపై నిపుణుల సెషన్‌లు, పరిశోధకులు,పరిశ్రమ నాయకులు మరియు విధాన నిర్ణేతలతో నెట్‌వర్కింగ్ అవకాశాలు.పేటెంట్ దాఖలు,ట్రేడ్ మార్క్‌లు కాపీరైట్‌లపై ఆచరణాత్మక మార్గదర్శకత్వం మొదలైనవి ఇందులో చర్చిస్తారన్నారు. దీనికి రిజిస్ట్రేషన్ రుసుము లేదని ఆయన అన్నారు. పరిశోధన, ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించడంలోను,వ్యాపార వృద్ధి మరియు విద్యా నైపుణ్యం కోసం మేధో సంపత్తిని ఉపయోగించుకోవడానికి అవసరమైన జ్ఞానం మరియు సాధనాలతో పాల్గొనేవారిని సన్నద్ధం చేయడం ఈ జాతీయ ఐపీ యాత్ర 2025 లక్ష్యమన్నారు.మరిన్ని వివరాలకు9848360295,8712655132, 8712655138, 8712655134 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిశ్రమలు,స్టార్టప్‌లు ఆవిష్కర్తలకు మేధో సంపత్తి మరియు ఆవిష్కరణలకు సంబంధించిన వారి ఉత్పత్తులు, సేవలు మరియు నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఉచిత స్టాళ్లను అందించబడతాయి అని, ఈ స్టాల్స్ సహకారాన్ని ప్రోత్సహించడం,మేధో సంపత్తి హక్కులపై అవగాహనను ప్రోత్సహించడం పరిశోధకులు, వ్యవస్థాపకులు,పరిశ్రమ నిపుణులు విధాన రూపకర్తలలో నెట్‌వర్కింగ్ అవకాశాలను పెంపొందించ చడం లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎన్.ద్వారకనాథ్ ప్రెసిడెంట్,ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషన్ అకాడమీ,అడ్వైసర్ ఆర్ అండ్ డి డాక్టర్ తులసీరామ్ నాయుడు,అసోసియేట్ డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ శివయ్య పాల్గొన్నారు.

# మాత సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి



**పీలేరు మేజర్ న్యూస్ :** మాత సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని పురస్కరించుకొని నేడు పీలేరులో స్థానిక బాస్ కార్యాలయం నందు భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కార్యవర్గ సభ్యులు ముల్లంగి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు బాస్ నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్నమయ్య జిల్లా విజిలెన్స్ %ఉ% మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూలి మనుస్మృతి అమలు చేసిన దుర్మార్గమైన చట్టాలను మంటలకు ఆహుతి చేసిన క్రాంతి జ్యోతి ఆధునిక భారత మహిళ తొలి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే వీరు కొనియాడారు బాల్యవివాహాలు, సతీసహగమనం, అంటరానితనం వంటి దురాచారాల నిర్మూలనకు విరోచిత పోరాటం చేశారని, వితంతువులకు పునర్వివాహాలు జరిపించాలని తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే తో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ఏర్పాటుచేసి ఆ పాఠశాలకు భారతదేశంలోనే మొట్టమొదటి తొలి ఉపాధ్యాయురాలుగా పని చేశారని అదేవిధంగా జ్యోతిరావు పూలే- సావిత్రిబాయి పూలే దంపతులు శూద్రుల కోసం, మహిళల కోసం అనేక పాఠశాలలు స్థాపించి బహుజన వర్గాల వెలుగుల నింపి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించారని. రైతులు,కార్మికులు మహిళా హక్కుల కోసం అన్ని రంగాల్లో సమానత్వం కోసం సమరయుద్ధం చేసిన క్రాంతి జ్యోతి మాత సావిత్రిబాయి పూలే అని, తుది శ్వాస వరకు సమాజసేవలో తరించిన ఆమె ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవలందించడంతో ఆమెకు ఆ వ్యాధి సోకి తుదిశ్వాస విడిచారని, సావిత్రిబాయి పూలే జీవితం, పోరాటాలు త్యాగాలను నేటి సమాజం అధ్యయనం చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని వీరు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ముల్లంగి కృష్ణయ్య, పల్లిపోగు హరినాథ, ముల్లంగి గురవయ్య, హరీష్, కిషోర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి దేవాలయాల్లో వెలుగులోకి వచ్చిన మరో శాసనం



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటంమండలంజ్యోతి గ్రామంలో పెన్నానది ఒడ్డున వెలసిన జ్యోతిర్లింగే శ్వర స్వామి దేవాలయానికి దక్షిణంగా ఉన్న మండపంలో అడుగు బాగాన మరో శాసనంవెలుగులోకి వచ్చిందిఇటీవలమహా శివరాత్రి సందర్భంగా దక్షిణ భారత పర్యాటక సంస్థ జిల్లా అధ్యక్షుడు జ్యోతి జార్జి, ప్రధాన కార్యదర్శి మురికి నాటి శ్రీనివాసులు ఇక్కడ ఉన్న శివలింగాలను, మండపాన్ని సందర్శించారు ఈ క్రమంలో మండపం అడుగున ఉన్న శాసనాన్ని కనుగొన్నారు దీనిని పోటో తీసి బెంగళూరు (మైసూరు) లో ఉన్న శాసనస లిపి నిపుణులు ఆచార్య ముని రత్నం రెడ్డికి పంపగా ఆయన పరిశీలించి ఇందులో " చిక్కడు కసువ రాజు సతి ఆ" (సె) అయిన "మంగ వారికి అత్త పాపము", వారికి అత్త తిప్పమ" సిద్దేశ్వరునికి " అని శాసనంలో ఉన్నట్లు తెలిపారని వారు అన్నారు. ఈసందర్భంగా ఆచార్య మునిరత్నం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అంతే కాకుండా ఇలాంటి ప్రాచీన చరిత్ర కలిగిన శాసనాలకురక్షణకల్పించాలని కోరారు.వీరితో పాటు మహా శివరాత్రికి బందోబస్తు మీద వచ్చిన పోలీసు భరత్ కూడా ఉన్నట్లు తెలిపారు

# రాష్ట్ర ప్రభుత్వం దూదేకులకు అన్యాయం చేస్తోంది...జి ఫజులుల్లా



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం రాష్ట్రంలో 5 ఎమ్మెల్సీ స్థానాల్లో నిన్న జరిగి నటువంటి అభ్యర్థుల ఎంపికలు గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తారు అన్నదానికి ఇది నిదర్శనం అని రాష్ట్ర దూదేకుల యువజన ఉపాధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా మైనార్టీ సెల్ ప్రచార కార్యదర్శి జి ఫజులుల్లా అన్నారు. కానీ రాష్ట్రంలో దూదేకుల కులస్తులు 20 లక్షల జనాభా కలిగినటువంటి సామాజిక వర్గంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చట్టసభల్లో అడుగు పెట్టనటువంటి కులం ఏదైనా ఉందంటే అది దూదేకులవారని అందరికీ తెలిసిన విషయమే ఆనాడు పాదయాత్రలో కానివ్వండి మహానాడులో కానివ్వండి టిడిపి అన్ని విధాలుగా దూదేకుల ముస్లింలకు చట్టసభల్లో అవకాశం కల్పిస్తారని గతంలో హామీ ఇవ్వడం జరిగింది. కానీ మాకు ఎటువంటి న్యాయం ఇప్పటికీ జరగలేదు.ఈ రోజున మూడు స్థానాలు టీడీపీ కైవసం చేసుకుంది. అందులో మాకు ఒక్క అవకాశం ఇచ్చి ఉండుంటే కొన్ని తరాలు చెప్పుకొని ఉండేవాళ్ళం కానీ మీ నిర్ణయం మాకు బాధను కలిగించింది. ఎందుకంటే మీరు ఎంపిక చేసిన ఈ మూడు వర్గాల వారికి గతంలో చట్టసభల్లో వారికి ప్రాధాన్యత ఇచ్చారు. ఎమ్మెల్సీలుగా కూడా చేశారు. నారా చంద్రబాబు నాయుడు దయచేసి మా దూదేకుల ముస్లింస్ని గుర్తించండి మాకు జరుగు తున్నటువంటి అన్యాయాన్ని గ్రహించండి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అవుతుంది కానీ దూదేకుల ముస్లిమ్స్ కి ఏ ఒక్క పదవి దక్కలేదు పార్టీ మీద మాకు ఉన్న గౌరవంతో గత కొన్ని సంవత్సరాలుగా మిమ్మల్ని నమ్ముకుని మేమంతా ఏకధాటిగా పని చేస్తున్న మమ్మల్ని గుర్తించడం లేదు. ఇంకా నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదు దయచేసి 20 లక్షల జనాభా యొక్క బాధని సహనాన్ని అర్థం చేసుకొని మాకు న్యాయం చేస్తారని ఆశిస్తూ మీ నిర్ణయాన్ని గౌరవిస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థులు బీద రవిచంద్ర , బిటి నాయుడు మరియు కావలి గ్రీష్మ కి హృదయపూర్వక శుభాకాంక్షలుతెలియ జేస్తున్నాము.

# రాష్ట్ర పులుల గణన కోసం 128 కెమెరాలు ఏర్పాటు

సిద్దవటం రేంజర్ బి కళావతి



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పులుల గణన కోసం సిద్దవటం రేంజ్ లో 128 కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సిద్దవటం రేంజర్‌బికళావతితెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం స్థానిక అటవీశాఖ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు పులుల గణన కోసం సిద్దవటం రేంజ్ లోని 64 స్థానాల్లో ఒక్కో స్థానంలో 2 కెమెరాలు చొప్పున 128 కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత ఏడాది 27 స్థానాల్లో మాత్రమేకెమెరాలుఏర్పాటుచేయడం జరిగిందని ఈ ఏడాది కొత్తగా మరో 37 స్థానాల్లో కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మార్చి 5వ తేది నుంచి ఆదివారం వరకు కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. 40రోజులపాటుకెమెరాల్లోనిడేటా సేకరించడం జరుగుతుందన్నారు. ఈ నెల 24వ తేదిన, ఏప్రిల్ 13వ తేదిన డేటాను సేకరించడం జరుగుతుందని రేంజర్ తెలిపారు.

# మాస్టర్ కిడ్స్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి మాస్టర్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని విద్యార్థలు ఏఐయం ఎస్ ఒలంపియాడ్ అకాడమీ సంస్థ గత నెల 16 వ తేదిన నేషనల్ లెవల్ పోటీలు నిర్వహించినట్లు మాస్టర్ కిడ్స్ స్కూల్ వ్యవస్థపకుడు ఖాదర్ బాషా ఖాన్ తెలిపారు. ఈ పోటీల్లో మా స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి, అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. ర్యాంకులు సాధించిన వారిలో 2వ తరగతి చదువుతున్న అయిషా సిధిక నేషనల్ లేవెల్‌లో 2వ ర్యాంకు సాధించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా 3వ తరగతి చదువుతున్న మథిహా మెహూరుఫ్ జోనల్ లెవెల్‌లో 6న ర్యాంకు, 5వ తరగతి చదువుతున్న పియండి. ధనిష్ ఖాన్ జోనల్ లెవెల్‌లో ర్యాంకు సాధించినట్లు ఖాదర భాష ఖాన్ తెలిపారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన మా విద్యార్థులకు ఆదివారం నాడు హైదరాబాద్ లోని ప్రముఖ రవింద్ర భారతి ఆడిటోరియంలో ప్రతభ పురస్కరాలను ప్రముఖ రచయిత, గాయకులు కడియాల ప్రభాకర రావు,ఎఐయంఎస్ ఒలంపియాడ్ అకాడమీ సంస్థ వ్యవస్థాపకులు యండి కలీముల్లా ఖాన్‌లు ప్రధానం చేశారు. ఈ పురస్కారాలనుమనస్కూల్‌విద్యార్థులుఅందుకోవడంచాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ కిడ్స్ స్కూల్ వ్యవస్థపకుడు ఖాదర్ బాషా ఖాన్ మాట్లాడుతూ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ, విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందించారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో కష్టపడి చడివి ఉన్నత శిఖరాలను ఆధిరోహిందాలని ఆయన సూచించారు.

# ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

– అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం– పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్య మంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగు తోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్క రించాలన్నారు. సమస్యను పట్టుకొనిపరిష్కారంకోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్యఏమిటి,దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా సంయుక్త కలెక్టర్ : ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదనరావు, ఎస్‌డిసి రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో అవార్డులను కైవసం చేసుకున్న శ్రీ నలంద విద్యార్థులు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ నలంద పాఠశాల నుండి, ఐఐటీ, జేఈఈ, నీట్, ఫలితాలలో జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి లక్ష్మణస్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా మ్యాథమెటిక్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ వారు ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పోటీ పరీక్షలలో 5వ తరగతి నుండి పి.ప్రవీణ, స్టేట్ 3వ ర్యాంక్ ను,8వ తరగతి నుండి ఎస్. తేజ శ్రీ జోనల్ స్థాయి అవార్డులను కైవసం చేసుకున్నారని వారు తెలిపారు. వీరు మార్చి 9వ తేదీన హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ గాయకులు , మోటివేషనల్ స్పీకర్ ప్రభాకర్ రావు మరియు యూనిక్ చిల్డ్రన్స్ అకాడమీ ఫౌండర్ ఖలీమ్ ఖాన్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ మా చిన్నారులు జాతీయ స్థాయికి ఎంపీక కావడం అలాగే ఇటువంటి పెద్ద కళాక వేదిక పై నుండి బహుమతులను అందుకోవడం మాకు చాలా ఆనందాన్ని కలిగించింది అని వారు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థిని విద్యార్థులకు నేటి సమాజానికి అనుగుణంగా విద్యను బోధించడంలో శ్రీ నలంద యాజమాన్యం ఎంతగానో కృషి చేస్తుందని వారు తెలిపారు. అలాగే ఐఐటి శిక్షణ ఇస్తున్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణమ్మ ,శివ, ప్రమీల, వైశాలి, కరుణ శ్రీ, బాబు తదితరులు అభినందించారని వారు తెలిపారు.

# విద్యార్థులు,నిరుద్యోగుల జీవితాలతో కూటమి సర్కార్ చెలగాటం

– రేపు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో యువత పోరు

– గోడపత్రికలను ఆవిష్కరించిన ఇంఛార్జి నిస్సార్ అహ్మద్




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు,నిరుద్యోగుల జీవితాలతో కూటమి సర్కార్ చెలగాటమాడుతోందని వైఎస్ ఆర్సిపి మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహ్మద్ ఆరోపించారు. ఇందులో స్థానిక వైయస్ఆర్సీపీ కార్యాలయం లో యువత పోరు కార్యక్రమ గోడపత్రికలను పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రేపు అనగా మార్చి నెల 12వ తేదీ (బుధవారం) వైసీపీ పార్టీ విద్యార్థుల నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి,చంద్రబాబు సర్కారుపై నిరసన గళాన్ని తెలుపుతూ,సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. మా ప్రధాన డిమాండ్లు ఏమనగా 5 త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్మెంట్,వసతి దీవెన కింద ఇవ్వాల్సిన రూ.4,600 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని,ఎన్నికల మేనిఫెస్టోలోచెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు భృతి ఇవ్వాలని మరియు కొత్త మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకోవడంతోపాటుగా పేదవిద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్, ఈశ్వర్ నాయక్,నర్రీ బాబాయ్,మహిళా నాయకురాలు బీరంగి రేవతి,శారదా రెడ్డి,మేరీ,నాయకులు గువ్వల నాగరాజు రెడ్డి,వి.ఎస్.రెడ్డి, చంద్రమౌళి,అశోక్ రాయల్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,మహేష్ బాబు,రాజేష్, హబీబ్,3వ వార్డు నూర్,హబీబ్,చరణ్ మరియు వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా భరోసా కల్పించండి

పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను, చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త అత్తారింటి వేధింపులు, భూ–ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలన్నారు. బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే విప్ అరవ శ్రీధర్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మార్చి 14న విజయవంతం చేయాలని రైల్వేకోడూరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ అన్నారు. సోమవారం రైల్వే కోడూరు జనసేన కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14న పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి రైల్వే కోడూరు నుండి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ తాతంశెట్టి నాగేంద్ర పలు మండలాలకు చెందిన జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతిఒకజనసేనకార్యకర్తలు, నాయకులు ఆవిర్భావ దినోత్సవానికి వెళ్లి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిఎన్ బ్రదర్స్, వెంకటసుబ్బయ్య కొండేటి వెంకటరమణ సుధాకర్ మద్దప్రోలు సభాపతి, ముత్యాల కిషోర్ తోపాటు జనసేనచెందినకార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు. అనంతరం గోడ పత్రాలను విడుదల చేశారు.

# అసంపూర్తిగా ఉన్న గృహాల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం

- ఎస్సీలు, బీసీలకు రూ. 50వేలు, ఎస్టీలకు రూ.75 వేలు
- నూతనంగా ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ఏప్రిల్ 20లోగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి అదనపు ఆర్థిక లబ్ధి
- లబ్ధిదారులందరూ సదవకాశాన్ని వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** 2019- 24 మధ్యకాలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశలలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న వాటిని పూర్తి చేయడానికి అదనంగా ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఈ మేరకు నూతనంగా ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. ఈ మేరకు గృహ నిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు జిల్లాకు అందాయ న్నారు. స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి అందరికీ ఇల్లు ఏర్పరచాలనే దృఢ నిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టింద న్నారు. ఇందులో భాగంగా పీఎంఎవై 1.0లో ఇల్లు మంజూరై, ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. జిల్లాలో దాదాపు 25 వేల మంది బిసి, ఎస్సీ, ఎస్టీ ల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయ న్నారు. గృహ నిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ. 1.80లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ 50వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు చొప్పునఆర్థికసహాయాన్నిరాష్ట్రప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. ఏప్రిల్ 20 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకునే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారని చెప్పారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసు కోవాలని హౌసింగ్ పీడీ శివయ్య ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమెనిటీస్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఇండ్లనిర్మాణం పూర్తి చేసుకోవడంలో నిధుల మంజూరు కొరకు మధ్యవర్తులు, ఇతరుల మోసపూరిత మాటలు నమ్మరాదని, సంబంధిత గృహ నిర్మాణ సిబ్బంది ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్లనుసంప్రదించాలన్నారు. లబ్ధిదారులకు ఏవైనా సందేహాలు ఉంటే గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ మొబైల్ 7093931084 నెంబర్ కు ఫోన్ చేసినివృత్తి చేసుకోవచ్చు న్నారు. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ధి సదవకాశాన్ని వినియోగించుకొని సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# కనుమలో గంగమ్మ తిరుణాల

### – కరపత్రాలు విడుదల చేసిన నిర్వాహకులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి గ్రామీణ మండలం, బసినికొండ పంచాయతీ,పుంగనూరు రోడ్డు నందు వెలసిన కనుమలో గంగమ్మ జాతర ఈనెల 15వ తేదీ శనివారం రాత్రి తిరణాల,16వ తేదీ ఆదివారం పగలలు తిరుణాల అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.సోమవారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎండోమెంట్ ఉద్యోగులు అంకన్న,రాజశేఖర్లతోపాటు బసిని కొండ గ్రామస్తులు సీతక యుగంధర్,గుట్ట రమణ,మండి వెంకటరమణ, విక్రమ్,మంచూరు గురుమూర్తి,నక్కింటి నారాయణ,దాసరి ప్రసాద్,కార్తీక్ ,బొగ్గులనరసింహులు,మురహరి,ఆలయ అర్చకులు రాగిపిండి వెంకటరమణ, గణేష్ తదితరులు పాల్గొని తిరునాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూబళ్లారిడ్రమ్స్,కేరళ వాయిద్యాలు, గెరిగిడ్యాన్సు,కీలుగుర్రాలు,చాందినిబండ్లు,డాన్స్‌రెడ్డప్పకళాబృందంచే ఆర్కెస్ట్రా అత్యంతవైభవంగాజాతరలో సందడి చేయనున్నారని తెలిపారు.అదే విధంగా శనివారం,ఆదివారం అన్నసంతర్పణ నిర్వహించడం జరుగుతుంద`న్నారు. కావున భక్తాదులు,బసినికొండ గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో జాతరలో పాల్గొని అమ్మవారికృపాకటాక్షాలకు పాత్రులు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ఘనంగా శ్రీ అమనగంటి శ్రీరాములు జయంతి



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** ఏపియన్‌జిఓస్ సంఘం వ్యవస్థాపకుడు, మరియు అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య వ్యవస్థాపకులు, శాసన సభ్యులు,శాసనమండలి సభ్యులుగా పనిచేసి ఉద్యోగుల హక్కులకోసం జీవితకాలంపోరాడి వారి అభివృద్ధి కై అహర్నిశలు పోరాటం చేసిన క్రామ్రేడ్. అమనగంటిశ్రీరాములు 104 వ జయంతిని పురస్కరించుకొని యన్‌జి జిఓస్ హెూమ్‌లోరాజంపేటఅసోసియేషన్‌ఆధ్వర్యంలోరాజంపేటరాజంపేట తాలూకాఅధ్యక్షుడు సెట్టెం వెంకటరమణ కార్యదర్శి వి చంద్రశేఖర్ రెడ్డి ట్రెజరర్ ఎం వరదయ్య అసోసియేట్ ప్రెసిడెంట్ రామాంజనేయులు ఉపాధ్యక్షులు శ్రీనివాసరాజు టి వెంకటసుబ్బయ్య ఎం రమేష్ బసవరాజు మనీ జిటా హరి వెంకటేశ్వర్లు పెన్షనర్లు అసోసియేషన్ అసోసియేషన్ కె.వి కిష్టయ్య గౌస్ ఖాన్‌పీవీ రమణ వార్లను అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించడం జరిగినది.

# వైకాపా మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా బీరంగి రేవతి నియామకం

### – శుభాకాంక్షలు తెలిపిన ఎస్.నిస్సార్ అహ్మద్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సీపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన బీరంగి రేవతిని నియమిస్తూ పార్టీ అధిష్ఠానం నియామక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో సోమవారం మదనపల్లి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహ్మదును ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా ఆయనను గజమాల,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపైనమ్మకంఉంచి ఈ పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు, మాజీ సీఎం వై.ఎస్.జగన్మో హన్ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ సభ్యులుమిథున్‌రెడ్డి,మాజీమంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలకు ఇందుకు సహకరించిన మదనపల్లి ఇంచార్జి నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,మునిసిపల్ చైర్ పర్సన్ వి.మానూజా రెడ్డిలకికృతజ్ఞతలు తెలియజేస్తున్నా నన్నారు. అంతేకాకుండా వైకాపా మహిళ విభాగాన్ని పటిష్ఠం చేసి,2029లో పార్టీని అధికారంలోకితీసుకురావడానికి,జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా,నిస్సార్ అహ్మదును ఎమ్మెల్యేగా చేసేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.రాష్ట్ర మహిళా కార్యదర్శిగా ఎన్నికైన బీరంగి రేవతికి పలువురు వైసిపినాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# 200 గ్రాముల బంగారు నగలు రికవరీ

### – ఒక సోనీ కెమెరా స్వాధీనం – దొంగతనాలు చేస్తున్న దొంగను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు – జిల్లా విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్లో 2024 లో రిపోర్ట్ కాబడిన దొంగతనం కేసులో ముద్దాయి కచ్చిలేటి వెంకటేశ్వర్లు తిరుపతి అర్బన్ జిల్లా అంబేద్కర్ కాలనీ ఆటోనగర్ లో నివాసం ఉన్నట్లు సమాచారంతో రాయచోటి సిసిఎస్ పోలీసులు మరియు రైల్వే కోడూరు పోలీసులు కలిసి సంయుక్తంగా ముద్దాయి కోసం గాలింపు చర్యలు చేపట్టి, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా, సీసీ కెమెరాల ద్వారా ఆదివారం నాడు ముద్దాయిని అరెస్ట్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముద్దాయి తాళం వేసిన ఇళ్లలో పగటిపూట దొంగతనాలు చేస్తూ ఉంటాడని, ముద్దాయి మీద ఇదివరకే 19 కేసులు అందులో ఒక మర్డర్ కేసు, ఒకటి హత్యాయత్నం కేసు, మిగతా 17 దొంగతనం కేసులు నమోదు కాబడ్డాయని తెలిపారు. ముద్దాయికి ప్రమాదం జరిగి కుడి కాలుకు సర్జరీ చేసి రాడ్స్ వేయడం వలన మంచం పై నుంచి కదలలేని పరిస్థితిలో ఉన్నాడన్నారు. అతని వద్ద ఉండిన సుమారు 200 గ్రాముల బంగారు నగలు, ఒక సోని ఎ7 కెమెరాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీటి విలువ 17 లక్షల 50 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ముద్దాయి నడవలేని పరిస్థితిలో మరియు ప్రతిరోజు మెడికల్ ట్రీట్మెంట్ తీసుకుంటూ ఉండటం వలన రిమాండ్ కు తరలించలేని పరిస్థితిలో 35 (3) బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ కింద నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు ఎంతో ముఖ్యం : ట్రాఫిక్ నియంత్రణకు, ప్రమాదాల గుర్తింపునకు, నేరాల పరిశీలనకు సీసీ కెమెరాలు చాలా అవసరం అని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. మార్కెట్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్ వంటి ప్రదేశాలలో నేరాల నియంత్రణకు, ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు సహాయపడ తాయన్నారు. ఇళ్ల వద్ద, అపార్ట్‌మెంట్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన దొంగతనాలు, ఇతర నేరాల నుండి రక్షణ పొందవచ్చున్నారు. దుకాణాలు, కార్యాలయాలు, పరిశ్రమలు వంటి ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన ఆస్తి నష్టం, నేరాల నుండి రక్షణ పొందవచ్చున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన భద్రతను పెంచవచ్చునని తెలిపారు. ఆలయాల ఆవరణలలో చోరీలు జరగకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసు కోవాలని ఎస్పీ జిల్లా ప్రజలకు సూచించారు. ఈ కేసును చేదించడంలో రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే ని, సిసి ఎస్ సిఐ చంద్రశేఖర్, రైల్వే కోడూరు సిఐ హేమ సుందర్, సిసిఎస్ ఎస్ఐ రామకృష్ణారెడ్డి కోడూరు ఎస్ఐ నవీన్, మరియు సిసిఎస్, కోడూరు పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## ఆధార్ అనుసంధానం కోసం రైతు కష్టాలు

రోజులు గడుస్తున్న పట్టించుకోని అధికారులు


...one Number & Pattadar Aadhaar Seeding Receipt
Transaction Id : TAPBMA012500644474
Authorized Agent: 11190137-DA
Date of Payment :02/03/2025
Application No : PBMA012500644474
Doc District అన్నమయ్య
Pattadhar Name : Bandaru Chinnaiah
Doc Village: చెర్లోపల్లి
Doc Mandal : చిట్వేల్
Pattadhar Mobile Number: 9346341340
Amount Paid (in Rs.): 50 (Fifty Rupees Only)
Note: 1. As per G.O.MS No 17, dated 6th March, 2019, the scanning charges beyond 4 pages has been revised to Rs. 5/- per page for uploading documents. The scanning charges up to 4 pages is free of cost.
2. Asking Bribe? - Call ACB 1064 or send a mail to complaints-acb@ap.gov.in
ఎవరైనా లంచం అడిగినా అవినీతికి పాల్పడినా టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫిర్యాదు చేయండి లేదా మీ ఫిర్యాదులను complaints-acb@ap.gov.in కి ఈ-మెయిల్ పంపండి.
3. To know the Application Status, Please visit https://ap.meeseva.gov.in.
RAJUKUNTA - Digital Assistant

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం తాసిల్దారి కార్యాలయంలో పనిచేసే అధికారులపై తీవ్రస్థాయిలో విమర్శలు ఉన్నాయి కేవలం భూమికి ఆధార్ కార్డు అనుసంధానం చేపించుకోవాలన్నా రోజులు తరబడి తిరగాల్సి వస్తుంది చిట్వేలి మండల పరిధిలోని చెర్లోపల్లి రెవెన్యూ గ్రామంలో ఖాతా నెంబర్ 67 బండారు చిన్నయ్య అనే రైతు తన వ్యవసాయ పాస్ బుక్ సంబం ధించి రాజు గుంట సచివాలయంలో కొద్ది రోజుల క్రితం దరఖాస్తు చేసుకున్నాడు ఆ రైతు తనకు ఆధార్ లింకు అయ్యిందని తన భూమికి డ్రిప్పు కోసం వెళ్లగా మీ భూమికి ఆధార్ లింకు లేదు అని చెప్పడంతో కంగు తిన్నాడు సచివాలయాలలో దరఖాస్తు చేసు కున్నదర ఖాస్తులుగ్రామ రెవెన్యూ అధికారులు స్వీకరించితహశీల్దార్‌కి పూర్తిస్థాయిలో నివే దికసమర్పించాల్సినబాధ్యతవారిపై ఉంటుం ది కొంతమంది గ్రామ రెవెన్యూ అధికారులు రైతులు ప్రత్యక్షంగా తమ దగ్గర ఇవ్వాలని చెప్పడంవిమర్శలకుతావిస్తుందిగ్రామ రెవె న్యూ అధికారులు అధిక సమయం చిట్వేలు లోనిప్రత్యేకగ్రామరెవెన్యూఅధికారుల కార్యాల యం ఏర్పాటు చేసుకొని అక్కడ ఉండడంతో ప్రజలకు ఇబ్బందికరాపరిస్థితి ఏర్పడింది ఆధార్ అనుసంధానం కాకపోవడంతో రైతుకు ప్రభుత్వం నుంచి రావలసిన రైతు భరోసా గాని సబ్సిడీ విత్తనాలు గాని మిగిలినవన్నీ పొందలేక పోతు న్నాడు సమ స్యల పరిష్కారంలో వారి నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనబడుతుంది

## ఈ నెల 12న జాబ్ మేళా

– పంతగాని నరసింహ ప్రసాద్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 12న నిరుద్యోగులకు జాబు మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రైల్వేకోడూరుటిడిపియువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగానినరసింహప్రసాద్‌అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ నాలుగు కంపెనీలు ద్వారా 1045 ఉద్యోగాలు ఉన్నాయని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పదవ తరగతి , ఆ పైన విద్యా అర్హతలు కలిగి ప్రతి ఒక్కరికీ 30 సంవత్సరాలు లోపు ఉండాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోనినిరుద్యోగులు ఈ సదావకాశాన్ని నియోజకవర్గంలోని అందరూ సద్వినియోగంచేసుకోవాలనిటిడిపినాయకులునరసింహా ప్రసాద్ పేర్కొన్నారు.



## 34,35 వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట





- కోటి రూపాయల అంచనాలతో ప్రారంభమైన అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే షాజహాన్ బాషా చొరవ ప్రశంసనీయం
- టిడిపి చేనేత రాష్ట్ర నాయకులు బోమ్మిశెట్టి పురుషోత్తం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని 34 ,35 వార్డులలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో అభివృద్ధి బాటలో పయనిస్తున్నాని తెలుగు దేశం పార్టీ చేనేత రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం అన్నారు. సోమవారం 34 వార్డులోని రామిరెడ్డి లే ఔట్ నందు జరుగుతున్న అభివృద్ధి పనులను వార్డు ఇంచార్జి బొమ్మిశెట్టి భాగ్యలక్ష్మితో కలసి పురుషోత్తం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వార్డుల్లో దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ఆయన స్పందిస్తూ కోటి రూపాయలు అంచనా వ్యయంతో మురుగు నీటి కాలువలు,సిమెంట్ రోడ్లు,విద్యుత్ స్తంభాలను మరియు ఇతరత్ర అభివృద్ధి పనులను మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పని కూడా చేసిన దాఖలాలు లేవని గుర్తుచేశారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా శాసనసభ సమావేశాల్లో పాల్గొం టున్న స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పనుల పురోగతిని తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని కితాబునిచ్చారు. 34 మరియు 35 వార్డులలో విద్యుత్ స్తంభాల అవసరాన్ని గుర్తించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లగానే వెంటనే ఆయన ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేసే దిశగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందని వివరించారు. ఇందులో భాగంగా మారుతీ నగర్ నందు కొనసాగుతున్న సిమెంట్ మురుగునీటి కాలువ నిర్మాణ పనులను బొమ్మిశెట్టి పురుషోత్తం, భాగ్యలక్ష్మి,బూత్ ఇంచార్జ్ వేల్పుల వెంకటేష్, నరసింహారెడ్డి, సురేంద్ర,ఆది, కృష్ణమూర్తి,విశ్వనాథ నాయుడులతో కలిసి క్షేత్రస్థాయిలో పనుల నాణ్యత,పురోగతిని పరిశీలించారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ప్రతిరోజు ప్రజాదర్బార్ నిర్వహిస్తూ ప్రజలతో మమేకమవుతూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని కొనియాడారు. ఇందులో భాగంగానే కోటి రూపాయలు నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభమై పురోగతిలో కొనసాగుతున్నాయని గుర్తుచేశారు. వార్డు ప్రజల అబీష్టం మేరకు అభివృద్ధికి పెద్దపీట వేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## రాయచోటి ఘటనలో హిందువులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

– మదనపల్లిలో వి.హెచ్.పి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,రాయచోటి నందు వీరభద్రస్వామి పార్వేట ఉత్సవంలో భాగంగా హిందువులపై ముస్లింలు చేసిన దాడిని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండించింది. ఇందులో భాగంగా సోమవారం మదనపల్లె పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చిత్తూరు బస్టాండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వి. హెచ్.పి నాయకులు బండి బాలాజీ, రామ్మోహన్,బిజెపి నాయకులు ఆకుల కృష్ణమూర్తి,వరదారెడ్డి నారదరెడ్డి, భగవాన్,బండి ఆనంద్,బర్నేపల్లి రవికుమార్,పులి నరేంద్ర రెడ్డి,తరిగొండ వెంకటరమణారెడ్డి,పులి శ్రీనివాసులు,కోసూరి భవాని తదితరులు మాట్లాడుతూ 2025 మార్చి 4న రాయచోటిలో జరిగిన వీరభద్ర స్వామి ఆలయ పార్వేటి ఉత్సవం సందర్భంగా భక్తులు ఊరేగింపు చేస్తుండగా ముస్లింలు హిందువులపై దాడి చేశారన్నారు. అదుపు చేయడంలో పోలీస్ శాఖ ఘోరంగా విఫలమైందని,పక్షపాత ధోరణితో హిందువులపైనే అమానుషంగా లాఠీఛార్జి చేసి,గాయపరిచారని మండిపడింది. హిందువులు,వి. హెచ్.పి నాయకులపైన కేసులో నమోదు చేయడం విడ్డూరమన్నారు. సున్నితమైన అంశాల విషయంలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించాలని, ఇటువంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే కేసులు ఎత్తివేయాలని సబ్ కలెక్టర్ మేఘస్వరూప్,డీఎస్పీ కొండయ్య నాయుడులకు వినతిపత్రం అందజేశారు. దీనిపై సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకుని హిందువులపై కేసులను ఎత్తివేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కార నివేదిక (గ్రీవెన్స్)కు అధికారులు గైర్హాజరు

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జిల్లా కలెక్టర్ ఆర్డిఓ తాసిల్దార్ కార్యాలయాలలో ప్రజా సమస్యల పరిష్కార నివేదిక కార్యక్రమం ప్రతి సోమవారం జరుగుతుంది మారుమూల ప్రాంతాల నుంచి ప్రజలు తమ అర్జీలు సమర్పించుకోవడానికి అటు జిల్లా కార్యాలయానికి ఇటు మండల కార్యాలయాలకు వస్తుంటారు చిట్వేలి తాసిల్దార్ కార్యాలయంలో నేడు అనగా సోమవారం జరిగిన ప్రజావాణి ప్రజా సమస్యల పరిష్కారాన్ని నివేదికకార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తహశీల్దార్ తప్ప మిగతా వారు గైర్ హాజరు కావడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది తమ సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చినప్పుడు సంబంధిత అధికారులు హాజరు కాకపోవడం వచ్చిన అర్జీదారులు మా గోడు వినే వారు ఎవరు అని చర్చించుకుంటూనారు ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా పాటించాలి ప్రజా సమస్యల పరిష్కార నివేదికకు ప్రతి సోమవారం అధికారులు హాజరు కావాలి కానీ ఇక్కడ విచిత్రమైన పరిస్థితి ఉంది మండల మెజిస్ట్రేట్ తక్షణమే జోక్యం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కార నివేదిక కార్యక్రమాన్ని సక్రమంగా జరిపి అధికారులు హాజరై అయ్యేటట్టు చూడాలని ప్రజలు విన్నవించుకుంటున్నారు



# పట్టుదల,క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు మీ సొంతం

– విద్యార్థులకు ప్రముఖుల సూచనలు,సలహాలు – ఘనంగా విజయభారతి గ్రాడ్యుయేషన్,ఫేర్వెల్ డే వేడుకలు





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు పట్టుదల,ఏకాగ్రతతో చదివి పరీక్షలకు హాజరైతే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని ప్రముఖులు సూచించారు.సోమవారం మదనపల్లె పట్టణంలోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో పదవ తరగతి గ్రాడ్యుయేషన్,ఫేర్వెల్ డే వేడుకలు అట్టహాసంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి చల్లపల్లె నరసింహా రెడ్డి,అజ్మతుల్లా ఖాన్,మోటివేషన్ స్పెషలిస్ట్ రామ్మూర్తి, ఇరిగేషన్ ఎస్.ఈ విఠల్ ప్రసాద్,డీఈఈ ప్రతాప్,బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం పదో విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు ఫేర్వెల్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఏడాదిపాటు చదివిన విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలని,తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలను క్షుణ్ణంగా చదివి పరీక్షలు రాయాలన్నారు. ముఖ్యంగా టీవీలకు,సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని తెలియ జేశారు.ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని నిర్ణీత సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవలన్నారు. ప్రశ్నా పత్రాన్ని క్షుణ్ణంగా చదివి సరైన సమాధానాలను రాయడం వల్ల మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చునన్నారు.ముందుగా మానసికంగా, ప్రశాంతంగా ఉండాలన్నారు.అనంతరం డాక్టర్ సేతు మాట్లాడుతూ విజయభారతి పాఠశాల ప్రతి ఏడాది పదో తరగతి ఉత్తీర్ణతలో మదనపల్లిలోనే ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణం అన్నారు.క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పించడంతో ప్రతి ఒక్కరూ మంచి మార్కులు సాధిస్తున్నారని,ఈ ఏడాది కూడా మన పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రథమ స్థానంలో నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.తమ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య తోపాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు,కరాటే,సామాజిక కార్యక్రమాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిశ్చితా, ప్రధానోపాధ్యాయురాలు రెడ్డిరాణి,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తప్పుడు కేసులు పెట్టిన ఎస్సై,సిఐపైన చర్యలు తీసుకోవాలి



**రాజంపేట,మేజర్ న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ విహెచ్పి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాజంపేటలో నిరసన తెలిపి అనంతరం సబ్ కలెక్టర్ ఆఫీసులోని ఏవో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా విహెచ్పి నాయకులు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, పెంచల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాయచోటిలో వీరభద్ర స్వామి ఫార్వేట ఉత్సవంలో ఈ నెల నాలుగో తేదీన జరిగిన సంఘటనకు నిరసనగా విహెచ్పి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మేడ రాజంపేటలో నిరసన ర్యాలీ చేయడానికి కూడా పోలీసుల అడ్డుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అని, హిందూదేశంలో హిందువులకు స్వేచ్ఛ లేకుండా తమ పండగలు కూడా జరుపుకునే పరిస్థితి లేకుండా ఉండే విధంగా కల్పిస్తున్న పోలీసు వ్యవస్థ రాయచోటి సంఘటన పైన సమగ్ర విచారణ జరిపిన వారి పైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనాదిగా కొన్నివేల సంవత్సరాల నుంచి జరుగుతున్న ఉత్సవం పైన అక్కడ ఉన్న ఒక వర్గం వారు అడ్డుకోవడం దానికి పోలీసులు వంద పాడడం హిందువులు పైనే లాటించార్జ్ చేసి హిందువులని అరెస్టు చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని, వెంటనే బేషరతుగా అరెస్టు అయిన వారందరినీ విడుదల చేసి, దీనికి బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా ఎస్సై నర్సింహారెడ్డి , సిఐ పైన చర్యలు తీసుకోవాలని వీహెచ్పీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో విహెచ్పి నాయకులు వంకాయల బాబు, దాస్రాజు శ్రావణ్ కుమార్, పెంచల్రాజు, బిజెపి నాయకులు పి నాగేశ్వరరావు, పి కృష్ణ, పట్టు పోగుల ఆదినారాయణ, వివి రమణ, పోతురాజు మస్తానయ్య, హిమగిరిరాజు, తోట నగేష్, తోట శ్రీనివాసులు, రామయ్య ,గుణ వర్మ, తరుణ్ కుమార్, వివిధ హిందూ సంఘాల నాయకులు రాజంపేట హిందూ బంధువులు పాల్గొన్నారు

# అంగన్వాడీలకు వేతనాలు పెంచండి : సిఐటియు

ఎన్నికల ముందు హామీలు ఎలా పోయాయి?



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : రైల్వే కోడూరులో కోడూరు తాసిల్దారు కార్యాలయం వద్ద సోమవారం అంగన్వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని విజయవాడలో జరిగే శాంతియుత ధర్నాకు బయలుదేరిన అంగన్వాడీలను అక్రమ అరెస్టులను ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలోధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి, పి. జాన్ ప్రసాద్ , కోడూరు ప్రాజెక్టు అధ్యక్షురాలు, ఎం రమాదేవి, మాట్లాడుతూ, చారిత్రాత్మక 42 రోజుల అంగన్వాడీల సమ్మె సందర్భంగా శిబిరాల వద్దకు వచ్చి కూటమి ప్రభుత్వం రాగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పది నెలలు గడుస్తున్నా జీతాలు పెంచకపోవడాన్ని వారు తప్పుపట్టారు. బ్రతికుండగా వేతనాలు పెంచకుండా, చనిపోయాక మట్టిఖర్చులు 20 వేలు ఇస్తామని అంగీకరించి, 15 వేలే చెల్లించేలా జీవో ఇచ్చినందుకు కూటమి నేతలు సిగ్గుపడాలన్నారు. సుప్రీంకోర్టు చెప్పినట్లు అంగన్వాడీలకు గ్రాడ్యుటి చట్టాన్ని అమలు చేయకుండా, రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటించి చేతులు దులుపుకుంటామంటే ఒప్పుకునేదిలేదన్నారు. మహిళా దినోత్సవం రోజు ముఖ్యమంత్రి ప్రస్తుతం చంద్రబాబు ప్రకటించింది, రిటైర్ అయి 62 మాత్రమే బెనిఫిట్ వస్తుందని, గ్రాడ్యుటీ చట్టం, ఐదు సంవత్సరాల తర్వాత, బెనిఫిటస్తుందని,తెలిపారు.సంవత్సరాలకొద్ది,సెంటర్ అద్దెలు, వంట ఖర్చులు నెలల తరబడి బకాయిలు పెడితే ఇచ్చే 11వేల వేతనం వీటికే సరిపోతుండగా, కుంటుంబాలను ఎలా పోషించుకోవలని ప్రశ్నించారు. తక్షణం అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, మొబైల్ యాప్ పని భారాన్ని తగ్గించాలని, సుప్రీంకోర్టు చెప్పినట్లుగా గ్రాడ్యుటి చట్టాన్ని అమలు చేయాలని, మినిట్స్ లో అంగీకరించిన అంశాలన్నిటికీ జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పై ఎమ్మార్వో మేడం కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకుమారి, శిరీష లీలావతి, ఈశ్వరమ్మవెన్నెలమణెమ్మ వాణి మైథిలి, రెడ్డమ్మ గాయత్రి, అంగన్వాడి టీచర్లు ఆయాలు మినీ వర్కర్లు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో వైకాపా మహిళా విభాగాన్ని బలోపేతం చేయండి

– తంబలూరి నీరుగట్టు మేరీకి ఇంఛార్జీ నిస్సార్ అహ్మద్ సూచన



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అధ్యక్షురాలిగా తంబలూరి నీరుగట్టు మేరీ నియమితుల య్యారు.ఈ నేపథ్యంలో సోమవారం ఆమె వైకాపా నియోజకవర్గం ఇంచార్జ్ నిస్సార్ అహ్మదును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా నియోజకవర్గంలో అన్నివిభాగాలకు అధ్యక్షులను ఎంపిక చేయడం జరిగిందన్నారు.పార్టీకి చేసిన నిస్వార్థమైన సేవలకుగాను తంబలూరి నీరుగట్టు మేరీని నియమించడం జరిగిందన్నారు. మున్ముందు సమర్థవంతంగా పనిచేసి నియోజకవర్గంలో మహిళ విభాగాన్ని పటిష్టంగా తయారు చేయాలని సూచించారు. అనంతరం మేరీ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించిన నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఇందుకు సహకరించిన స్థానిక నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.మహిళా సాధికారతకుపెద్దపీటవేసినమాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా,మదనపల్లె ఎమ్మెల్యేగా నిస్సార్ అహమ్మదును గెలిపించుకునేందుకు నిర్విరామకృషిచేస్తానని ఆమె స్పష్టం చేశారు.

# ఘనంగా పదవ తరగతి వీడ్కోలు సమావేశం




**కలికిరి మేజర్‌న్యూస్ :** కలికిరి ఇండియన్ పబ్లిక్ స్కూల్ లో సోమవారం 10వ తరగతి వీడ్కోలు సమావేశం కరస్పాండెంట్ జి సుజాత ఆధ్వర్యంలోఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కలికిరి ఎంఈఓ కరిముల్లా జ్యోతిరావు పూలే ప్రిన్సిపల్ సోమశేఖర్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వై ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అని వివేకానందుని సూక్తిని పాటించి శ్రమించాలన్నారు . ఎంఈఓ కరిముల్లా మాట్లాడుతూ కష్టపడి పనిచేయటానికి మించిన ప్రత్యాన్మాయం లేదన్నారు. సోమశేఖర్ ప్రిన్సిపల్ పిల్లలు క్రమశిక్షణ దృఢ సంకల్పంతో లక్ష్యాన్ని సాధించాలనిహితవుపలికారు. కరస్పాండెంట్ సుజాత 100% ఫలితాలు సాధిస్తూ 590 మార్కులు సాధిస్తే గొప్ప బహుమానం ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షాహిన నాగజ్యోతి అమీర్ అనూష మరియు సబిహాతోపాటు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిట్వేలిలో అంగన్వాడీల నిరసన కార్యక్రమం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు చిట్వేలి మండలంలోని అంగన్వాడీలు భారీ స్థాయిలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట తమ నిరసన కార్యక్రమాన్ని తెలియజేయడం జరిగింది అలాగే తాసిల్దార్ కు తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ వినతి పత్రం సమర్పించారు చాలీచాలని జీతాలతో తమ పని చేస్తున్నామని ప్రస్తుతం నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోయాయని జీవన ప్రమాణం కష్టంగా ఉందని ప్రభుత్వం తమ మీద దయవుంచి కనీస వేతనం 26 వేల రూపాయలు చేయాలని అలాగే గ్రాట్యూటీ ఇవ్వాలని తమ కుటుంబంలో ఎవరైనా చనిపోతే ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రీ స్కూల్ లను బలోపేతం చేయాలని అంగన్వాడీ పిల్లలకు తల్లి వందనం పథకం వర్తింపజేయాలని ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఖచ్చితంగా అంగన్వాడి స్కూల్లో ఉండేవిధంగాజీఓతేవాలనివారు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో సుజాత రమణ కుమారి నాగరత్న సుధారాణి పాల్గొన్నారు



# విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభ చాటాలి

– ఏబీవీపీ నాయకుల అకాంక్ష



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మదన పల్లి శాఖ ఆధ్వర్యంలో సోమవారం బీటీ కాలేజీ మైదానంలో 'ఖేలో భారత్' కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పట్టణంలోని ప్రభుత్వ,ప్రైవేటు డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడం కోసంగా వాలీబాల్ మరియు కబడ్డీ పోటీలు పురుషులకు మరియు మహిళలకు వేరువేరుగా పోటీలు నిర్వహించడమైంది.ఏబీవీపీ అన్నమయ్య జిల్లా ప్రముఖ్ ఆంజనేయ రెడ్డి అధ్యక్షత జరిగిన సమావేశానికి సురక్ష ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బైసాని నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో శారీరిక,మానసిక దారుఢ్యం పెరగడం కోసం క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని,నగర క్రీడోత్సవం పేరు మీద ఏబీవీపీ ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు.ముఖ్య వక్తగా ఏబీవీపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి సుమన్ ప్రసంగిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసమే కాకుండా,అనేక రకాలైనటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందులో భాగంగా దేశవ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించడం కోసం ఖేలోభారత్ నిర్వహించడం జరుగుతుందన్నారు.నేటి విద్యార్థులు ఆటలకు దూరమై,సెల్ ఫోను,కంప్యూటర్ కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, దేశం కూడా క్రీడల్లో వెనుకబడి ఉందని విద్యార్థి దశనుంచే క్రీడలు ప్రోత్సహించి వారిని యువశక్తిగా మార్చడం కోసంగా ఏబీవీపీ నిరంతరం ప్రయత్నం చేస్తుందన్నారు.అనంతరం వాలీబాల్ పురుషుల విభాగంలో మొదటి బహుమతి శ్రీనివాస డిగ్రీ కాలేజ్,ద్వితీయ బహుమతి జ్ఞానాంబిక డిగ్రీ కాలేజ్,మహిళా విభాగంలో మొదటి బహుమతి ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజ్,ద్వితీయ బహుమతి జ్ఞానాంబిక డిగ్రీ కాలేజ్ గెలుపొందారు.కబడ్డీ పోటీల్లో పురుషులు విభాగంలో మొదటి బహుమతి జ్ఞానాంబిక డిగ్రీ కాలేజ్,ద్వితీయ బహుమతి బిటి డిగ్రీ కాలేజ్ గెలుపొందడం జరిగింది.మహిళ విభాగంలో జ్ఞానాంబిక డిగ్రీ కాలేజ్ మొదటి బహుమతి గెలుపొందిగా ద్వితీయ బహుమతి ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజ్ గెలుపొందారు.గెలుపొందిన విజయతలందరికీ ట్రోపి,మెడల్స్ ని బహూకరించి ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్ సాయి హితేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయి ప్రకాష్ రెడ్డి,పట్టణ కార్యదర్శి కిషోర్, నాని,మోహన్‌రాజ్,పురుషోత్తం కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత పోరు విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు




**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** ఈ నెల 12న జిల్లా రాజధాని రాయచోటి నందు జరగబోయే యువత పోరు విజయవంతం చేయండని రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానికవైసీపీ కార్యాలయంలో ప్రత్యేక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు ఈనెల12న యువత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఇందుకు ఉమ్మడి ప్రభుత్వం చేస్తున్న దగాకోరు పనిని ఎండగట్టే విధంగా యువత పోరును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని యువత మరియు పార్టీ నాయకులు బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఉదయం ఏడు గంటలకు జెండా ఆవిష్కరణ జరిగిన తర్వాత యువత మొత్తం జిల్లా రాయచోటికి తరలిపోవాలని అక్కడ కలెక్టర్ కార్యాలయం నందు జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి యువకులు మహిళలు విద్యార్థులు అందరూ పాల్గొని యువత పోరును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు వెలకచర్ల శివ ప్రసాద్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్స్ సభ్యులు అన్వర్ భాష జడ్పిటిసి పాలింకోట రత్నమ్మ, సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి సుబ్రమణ్యం రెడ్డి శివయ్య రమేష్ నాగేంద్ర నందా బాల సుబ్బరామరాజు, కౌ రెడ్డి సిద్దయ్య, ఆర్య సంఘం అధ్యక్షులు గుణిశెట్టి రమేష్, సర్పంచులు ఆనాల కవితా చంగల్ రెడ్డి, శైలజ ఎంపీటీసీ లత, అబ్దుల్ సలాం కొప్పల శంకరయ్య కరిముల్లా, కన్నా తదితరుల పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేని మహిళలు,యువతులు ఆదర్శంగా తీసుకోవాలి

– కొనియాడిన బీసీ ఐక్యవేదిక నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** నేటితరం మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే ఆదర్శమని బీసీ ఐక్యవేదిక నాయకులు కితాబునిచ్చారు.సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఆర్టీసీ బస్టాండ్,అంబేద్కర్ కూడలిలోని నరసింహ కాంప్లెక్స్ వద్ద బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి జన్నే రాజేంద్ర నాయుడు,పొదల నరసింహులు,కట్ట గంగులప్ప,మౌలాలి,చంద్రశేఖర్ నాయుడు,సుబ్రమణ్యం, శ్రీరాములు,శివలు హాజరయ్యారు.ఈ జన్నే రాజేందర్ నాయుడు,పొదల నరసింహులు మాట్లాడుతూ స్త్రీవిద్య కోసం ఉద్యమించిన మొట్టమొదటి మహిళా సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అన్నారు.తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో దేశంలో స్త్రీవిద్య వ్యాప్తికి ఆమె నడుం బిగించారన్నారు.స్త్రీవిద్య కోసం మొట్టమొదటి పాఠశాలను నిర్మించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఆమె చూపిన మార్గంలో మహిళలు నడుచుకొని సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.

## జనం కోసం జనసేనతో కలిసి నడుద్దాం

– 14వ తారీఖున చలో పిఠాపురం విజయవంతం చేద్దాం

– యర్రం శెట్టి హరిబాబు



**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** జనం కోసం జనసేనతో కలిసి నడుద్దాం, పిఠాపురంలో ఆవిర్భావ సభను చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విజయవంతం చేద్దామని జనసేన యువ నాయకులు యర్రం శెట్టి హరిబాబు ప్రజలకు పిలుపునిచ్చారు.పిఠాపురం నియోజకవర్గం చిత్రాలలో జరగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి పెనగలూరు మండలం నుండి చలో పిఠాపురం అంటూ జనసేన పార్టీ మండల డైనమిక్ సీనియర్ నాయకులు ఎన్నారై యర్రం శెట్టి హరిబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాలలో జరగబోయే 12వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో మండల పరిధిలోని కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా ఉంటూనే గ్రామీణ అభివృద్ధి, శాఖల మంత్రిగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నటువంటి మన అధినేత శ్రీ కొన్నిదల పవన్ కళ్యాణ్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా. మండల జనసేన సీనియర్ యువ నాయకులు గొబ్బూరి హరికృష్ణ ప్రసంగిస్తూ. గత ఐదేళ్లలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు జరగకుండా అడ్డుకున్న వైసిపి ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించి వేయడంతో మన అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ చేసిన కృషి మరువలేనిది అంటూ తెలియజేశారు.

## వివాహితపై అత్యాచారం కేసులో నిందితులు అరెస్ట్

– వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ సత్యనారాయణ

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వివాహితపై గ్యాంగ్ రేప్ కేసులో నిందితు లను సోమవారం రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు.సీఐ సత్యనారాయణ కథనం మేరకు నిమ్మనపల్లి మండలం,తవళం పంచాయతీ నాయనవారిపల్లికి చెందిన ఓ వివాహిత గత నెల 27వ తేదీన పాలుపోయడానికి వెళుతుండగా సమీప గ్రామం నల్లమోళ్లపల్లెకు చెందిన నాగేంద్ర,సురేంద్ర అనే ఇద్దరు వ్యక్తులుఆమెను వెంబడించారన్నారు.కాపుకాచి,మార్గమధ్యంలో అటకాయించి చెట్లపొదల్లోకి తీసుకెల్లి నోటిలో గుడ్డలు కుక్కి అరవకుండా చేసి,ఒకరి తర్వాత ఒకరు ఆ వివాహితపై అత్యాచారం చేశారని వివరిం చారు.ఈ విషయం ఎవరికైనా చెబితే నీభర్తను చంపేస్తామని వివాహితను బెదిరించడంతోఆమె ఐదు రోజులపాటు ఎవరికి చెప్పకుండా మనసులోని కుమిలిపోయిందన్నారు. ఆవేదన తట్టుకోలేక ఈనెల 7వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిమ్మనపల్లి పోలీసులు కేసు నమోదు చేశారన్నారు.సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి గ్యాంగ్ రేప్ కేసులో నిందితులైన నాగేంద్ర, సురేంద్రలను అరెస్టు చేసినట్లు తెలిపారు. సాంకేతిక సాక్షాధారాలతో కోర్టులో హాజరు పరచగా కోర్టు నిందితులకు రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.



## భూగర్భ జలాల పెంపుకే ఇంకుడు గుంతలు

ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో భూగర్భ జలాల పెంపు కోసం ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంకుడు గుంతల తవ్వకాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఉపాధి సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన ఉపాధి సిబ్బందితో జరిపిన సమీక్షలో మాట్లాడుతూ మండలంలోని 21 పంచాయతీలలో ఇప్పటికే 45 గురుకుల నిర్మాణానికి సిబ్బంది ప్రతిపాదన సిద్ధం చేయడంపై అభినందించి ప్రోత్సహించారు. ఉపాధి హామీలో పని దినాలు పెంపు తో ప్రతి కూలికి పని కల్పించి తద్వారా వారికి జీవన భృతి భవిష్యత్తులో ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టడానికి ఈ పనులు దోహద పడతాయన్నారు. గోశాల నిర్మాణాల వేగవంతం చేయడం హర్షణీయమని పూర్తికాని గోశాల నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు. ఈ సమీక్షలో ఏపీవో అంజనప్ప, ఈసీ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు శంకర, నాగార్జున, శేఖరమ్మ, వెంకటరమణ ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు

## తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలి

సమగ్ర శిక్షణ శాఖ సిబ్బంది



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలంలో పనిచేస్తున్న సమగ్ర శిక్షణ శాఖ సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సోమవారం విద్యాశాఖ కార్యాలయం వద్ద భోజన విరామం సమయం లో తమ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెసెంజర్ అధ్యక్షుడు హరినాథ్ తమ న్యాయమైన డిమాండ్లు 1.గ్రాట్యూటి అమలు చేయాలని, 2.సమ్మె కాలపు ఒప్పందా లను వెంటనే అమలుపరిచేలా చూడాలని, 3. మినిమం ఆఫ్ టైం స్కేల్ ను అసెంబ్లీలో ప్రకటన చేయాలి. 4. పదవీ విరమణ వయసు 62 సంవత్సరాల కు పెంచాలని, 5. హెచ్ ఆర్ పాలసీ అమలకు అసెంబ్లీలో ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తమ డిమాండ్లు వేరే వరకు నిరసనను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణ కార్యాలయ సభ్యులు , డిటి ఈవో రెడ్డి శివశంకర్, ఎంఐఎస్‌పి వెంకటరమణ సి ఆర్ ఎం టి సభ్యులు అరుణ జ్యోతి, ఇ. ఇందిరా, టి. సునీత, టీ. వెంకటసుబ్బయ్య, పిటిఐ పోస్ట్ పి జనార్ధన్ , వి శివయ్య ఐఇ డిటిపి. రంగస్వామి, వి వసుంధర లు పాల్గొన్నారు